ప్రజాజ్యోతి
కామారెడ్డి
నిజామాబాద్
గురువారం | 20 | ఫిబ్రవరి | 2025 | పేజీలు: 7

## నెలలు గడుస్తున్నా కమిషన్‌కి నోచుకోని రేషన్ డీలర్లు!



2

## ఫాంహౌస్‌కి పరిమితమైన కేసీఆర్‌కు

# ప్రతిపక్ష హెూదా ఎందుకు?



### టీపీసీసీ అధ్యక్షులు మహేశ్ కుమార్ గౌడ్

**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** ఫాం హౌస్ కి పరిమితమైన కేసీఆర్ కు ప్రతిపక్ష హెూదా ఎందుకు అని టీపీసీసీ అధ్యక్షులు మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలో పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనంలో బుధవారం టీపీసీసీ అధ్యక్షులు మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పిన కేసీఆర్ తీరు మారలేదని, అధికారం కోసం గుంట నక్కలా కేసీఆర్ ఎదురు చూసిన ఫలితం ఉండదన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ఓపికను పరీక్షించ వద్దని హెచ్చరిస్తున్నామని, తెలంగాణలో ప్రజాపాలన నడుస్తోందన్నారు. కేసిఆర్ పాలనకు, కాంగ్రెస్ పాలనకు నక్కకు నాగలోకానికి ఉన్న తేడా ఉందని, బిఆర్ఎస్ పార్టీ ఇచ్చిపోయిన సీఎంఆర్ఎఫ్,చెక్కుల బిల్లులను కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేసిందన్నారు. కాంగ్రెస్ అభివృద్ధి,సంక్షేమం చూసి ఓర్వలేక కేసిఆర్ అండ్ కో ఓర్వలేకపోతోందన్నారు. వచ్చే ఎన్నికల నాటికి తెలంగాణ రాజకీయ ముఖ చిత్రంలో బీఆర్ఎస్ ఉండదని జోస్యం చెప్పారు. కారు పార్టీకి ఎన్ని రిపేర్లు చేసిన ఫలితం శూన్యమని ఎద్దేవా చేశారు.కేసిఆర్ మాటలు దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉన్నాయని, పార్టీ ..మిగతా 2లో



## అరుణ వర్ణపు వెలుగు 'మోదుగు'

7

## బీజేపీకి చెక్ పెడుతున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డి



### హెూరా హెూరీగా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం
### త్రిముఖ పోటీలో ముందు వరు సలో కాంగ్రెస్ అభ్యర్థి

**ఫిబ్రవరి 19, (ప్రజా జ్యోతి)** కరీంనగర్, అదిలాబాద్, నిజా మాబాద్, మెదక్, పట్టభ ద్రుల నియోజకవర్గంలో తీసుకుంటే త్రిముక పోరు కొన సాగుతుం ది. ముందు వరుసలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డి ఉండగా రెండవ స్థానంలో బీజేపీ అభ్యర్థి అంజిరెడ్డి, బి ఎస్ పి అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ పోటీ పాడుతున్నారు. ప్రధానంగా అభ్యర్థులు నేతలు ఎంపీ, ఎ మ్మెల్యే పై ఆధారపడి ప్రచారం చేయడం, గెలుపు ఓటమి పై ప్రభావితం చేస్తుంది. ముఖ్యం గా ఉత్తర తెలంగాణ జిల్లాల కాంగ్రెస్ ఎక్కువ గెలుపు అవ కాశాలు ఉన్నాయి. ఇకపోతే ఈ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం పిసిసి అ ధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ రంగంలోకి దిగడం గెలుపు కు అవకాశాలు తీసు కొస్తున్నా యి.మరోవైపు గత ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా జీ వన్ రెడ్డి గెలుపొందిన విష యం తెలిసిందే. కాంగ్రెస్ లో కీలక పదవుల్లో ఉన్న పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, కరీంనగర్ జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు, మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి షబ్బీర్ అలీ, పోచారం శ్రీనివాస్ రెడ్డి ..మిగతా 7లో

# ఎల్లారెడ్డిలో ఘనంగా ఛత్రపతి శివాజీ శోభయాత్ర





ఎల్లారెడ్డి ఫిబ్రవరి -19(ప్రజా జ్యోతి) హిందూ ధర్మానికి వన్నె తెచ్చిన వీరుడు ఛత్రపతి శివాజీ జయంతి సందర్భంగా శోభయాత్రను ఎల్లారెడ్డి పట్టణంలో యువకులు పెద్ద ఎత్తున ర్యాలీలు తీశారు. జై శివాజీ%ౕ%జైజై శివాజీ, భారత మాతాకీ జై, భవానీ మాతాకు జై అంటూ నినాదాలు చేశారు. పార్టీలు, కులమతాలకు అతీతంగా శివాజీ ఉత్సవ భారీ శోభాయాత్రలను నిర్వహించారు. విశ్వ హిందూ పరిషత్ భజరంగ్ దళ్ ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం శ్రీశ్రీశ్రీ ముత్యాల పోచమ్మ ఆలయం నుంచి స్థానిక సీఐ రవీందర్ నాయక్, ఎస్సై మహేష్ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. పోచమ్మ ఆలయం నుంచి ప్రత్యేకంగా మున్సిపల్ మీదుగా గాంధీచౌక్, పోలీస్ స్టేషన్ వరకు ఊరేగించారు. పలువురు వర్తకులు ఛత్రపతి శివాజీ హిందూ సమాజానికి చేసిన సేవలను కొనియాడారు.యువత మంచి చెడును గుర్తించాలని ప్రజలకు నిస్వార్థ సేవలు అందించారు.

## ఫాంహౌస్‌కి పరిమితమైన కేసీఆర్‌కు ప్రతిపక్ష హెూదా ఎందుకు?

మొదటి పేజీ తరువాయి...

ఫిరాయింపు ల గురించి మాట్లాడానికి కేసీఆర్ కు సిగ్గు ఉండాలన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిఆర్ఎస్,బీజేపీ కుట్రలను తిప్పి కొట్టి కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డిని భారీ మెజార్టీ తో గెలిపించాలన్నారు. ఏడాదికి 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని నమ్మబలికి మోసం చేసిన బీజేపీ కి పార్టీకి ఓటేస్తారా.. ఏడాదిలో 56 వేలు ఉద్యోగాలు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తారా తేల్చుకోండని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఎక్సైజ్, జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి క్రిష్ణారావు, జిల్లాకు చెందిన మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ ఆలీ, మాజీ ఎమ్మెల్సీ లు జీవన్ రెడ్డి, అరికెల నర్సారెడ్డి, వర్ధన్నపేట్ ఎమ్మెల్యే నాగరాజు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మోహన్ రెడ్డి, కరీంనగర్ పట్టభద్రుల నియోజకవర్గం కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, పట్టభద్రులు పాల్గొన్నారు.



## నెలలు గడుస్తున్నా కమిషన్‌కి నోచుకోని రేషన్ డీలర్లు!

రామారెడ్డి ఫిబ్రవరి 19 (ప్రజా జ్యోతి) రేషన్ డీలర్ ల కమిషన్ దేవుడేరుగు, ఇచ్చే కమిషన్ సరైన సమయానికి ఇస్తే వారి కుటుంబాలు బాగుపడతాయి, చాలామంది రేషన్ డీలర్లు చాలా ఇబ్బందుల్లో కూరుకుపోతున్నారని సమాచారం వాస్తవంగా ఫిబ్రవరి నెల ముగుస్తున్నప్పటికి రేషన్ డీలర్లు తాము పంపిణీ చేసినటువంటి డిసెంబర్ మాసం యొక్క కమిషన్ ఇంతవరకు పొందలేదు.. గత పది సంవత్సరాల నుండి ప్రత్యామ్నాయ సరుకులు లేక కేవలం ఒక బియ్యం పైననే వచ్చే కమిషన్ పైన ఆధారపడిన రేషన్ డీలర్ల కుటుంబాలు అడుగడుగునా అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయి.. డిసెంబర్ నెలలో పంపిణీ చేసినటువంటి రేషన్ బియ్యం యొక్క మిషన్ కోసం ఫిబ్రవరి మాసం చివరి వరకు ఎదురుచూపులు చూడాల్సిన పరిస్థితి ఉన్నది.. అసలే అంతంత మాత్రం కమిషన్తో ఇటు దుకాణంలో హామాలిని, మరియు దుకాణం యొక్క అద్దెని అలాగే కుటుంబపోషణ చూసుకోవడం అనేది రేషన్ డీలర్లకు భారంగా మారింది.



## నెలలు గడుస్తున్నా కమిషన్‌కి నోచుకోని రేషన్ డీలర్లు

కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి ఫిబ్రవరి 19. ఫిబ్రవరి నెల ముగుస్తున్నప్పటికి రేషన్ డీలర్లు తాము పంపిణీ చేసినటువంటి డిసెంబర్ మాసం యొక్క కమిషన్ ఇంతవరకు పొందలేదు. గత పది సంవత్సరాల నుండి ప్రత్యామ్నాయ సరుకులు లేక కేవలం ఒక బియ్యం పైననే వచ్చే కమిషన్ పైన ఆధారపడిన రేషన్ డీలర్ల కుటుంబాలు అడుగడుగునా అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయి.. డిసెంబర్ నెలలో పంపిణీ చేసినటువంటి రేషన్ బియ్యం యొక్క మిషన్ కోసం ఫిబ్రవరి మాసం చివరి వరకు ఎదురుచూపులు చూడాల్సిన పరిస్థితి ఉన్నది.. అసలే అంతంత మాత్రం కమిషన్తో ఇటు దుకాణంలో హామాలిని, మరియు దుకాణం యొక్క అద్దెని అలాగే కుటుంబపోషణ చూసుకోవడం అనేది రేషన్ డీలర్లకు భారంగా మారింది.

## రైల్వే కనెక్టివిటీ పెరిగితే శరవేగంగా అభివృద్ధి

### నిజామాబాద్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ డిస్ట్రిక్ ప్రెసిడెంట్ ఆర్.జగదీశ్వరరావు

ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి: నిజామాబాద్ తెలంగాణ ప్రాంతంలో అభివృద్ధి చెందుతున్న నగరాలలో మొదట వరుసలో ఉంది అని ఐతే ఇక్కడ రైల్వే కనెక్టివిటీ పెరిగితే మరింత శరవేగంగా అభివృద్ధి చెందుతుంది అని నిజామాబాద్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ డిస్టిక్ ప్రెసిడెంట్ ఆర్.జగదీశ్వరరావు అన్నారు.ఈ అన్యువల్ సేఫ్టీ ఇన్స్పెక్షన్ లో భాగంగా నిజామాబాద్ రైల్వే స్టేషన్ ని సందర్శించడానికి వచ్చిన సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్,డిఆర్ యం. లోకేష్ వైస్నోయిని కలసి బుధవారం వినతి పత్రం అందజేశారు. అధ్యక్షుడు జగదీశ్వర్ రావు మాట్లాడుతూ రైల్వే ట్రాక్ డబ్లింగ్,ప్లాట్ ఫామ్ లో విస్తరణ,మధ్యాహ్నం పీక్ హావర్స్ టైములో హైదరాబాద్,ముంబై వైపు ట్రైన్ వేయాలని కోరారు. అదే విధంగా ధర్మబాద్ లో పార్కింగ్ చేస్తున్న రైళ్ళని నిజామాబాదు వరకు నడపాలని,వందేభారత్ రైళ్లని ఇక్కడి వరకు పొడిగించాలని అన్నారు. ఉత్తరభారత్ పట్టణాలను కలుపుతూ రైళ్ళని నిజామాబాదు మీదుగా నడపాలని సూచించారు. గూడ్స్ షెడ్ ని వేరే చోటికి తరలించాలని,గూడ్స్ ట్రాన్స్పోర్ట్ సమస్యలు పరిష్కరించి వ్యాపారస్థులను ఆదుకోవాలని అన్నారు. అసంపూర్తిగా ఉన్న బ్రిడ్జిలను త్వరితగతిగా పూర్తి చేయాలనీ,నిజామాబాదు స్టేషన్ సర్వంగా సుందరంగా తీర్చిదిదాలని కోరారు. పసుపు,వరి రైతులకు సులభంగా తమ పంటను మార్కెట్ కి తరలించడానికి సహకరించాలని కోరారు. రైల్వే బ్రిడ్జి, డబ్లింగ్ పూర్తయితే పైన తెలిపిన అన్ని సమస్యలు పరిష్కరిస్తామని సానుకూలంగా స్పందిస్తూ హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి కమల్ ఇనాని,సభ్యులు శ్రీనివాస్ రావు,గంగాధర్ రావు,ఇతర సభ్యులు పాల్గొన్నారు.





## బ్రహ్మాజీ వాడి గ్రామంలో ఘనంగా ఛత్రపతి శివాజీ వేడుకలు

తాడ్వాయి ఫిబ్రవరి 19 ప్రజా జ్యోతి బ్రహ్మాజీ వాడి గ్రామంలో చత్రపతి శివాజీ సంఘ సభ్యులు ఆధ్వర్యంలో ఘనంగా శివాజీ జయంతి వేడుకలు నిర్వహించారు. అనంతరం చత్రపతి శివాజీ అందరికీ ఆదర్శమని అతని అడుగుజాడల్లో అందరు నడవాలని, హిందూ సనాతన ధర్మం సాంప్రదాయాలు కాపాడిన శివాజీ గణేష్ అందరికీ స్ఫూర్తి దాయకమని బ్రహ్మాజీ వాడి శివాజీ గణేష్ సంఘ సభ్యులు తెలిపారు. బ్రహ్మాజీ వాడి గ్రామంలో వచ్చే సంవత్సరంలోపు శివాజీ విగ్రహాన్ని పని పూర్తవుతుందని ఆరే క్షత్రియ సంఘ సభ్యులు తెలిపారు.

# ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి





ధర్పల్లి (ప్రజా జ్యోతి) 19 ఫిబ్రవరి: మండల కేంద్రంలో బుధవారం రోజు చత్రపతి శివాజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు శివాజీ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు జిర్రా మహిపాల్ యాదవ్ ఆధ్వర్యంలో ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేశారు ఈ సందర్భంగా మహిపాల్ యాదవ్ మాట్లాడుతూ ధర్మం కోసం పోరాడిన మరాఠా యోధుడు ఛత్రపతి శివాజీ భావి తరాలకు ఆదర్శనీయుడని అన్నారు కార్యక్రమాన్ని పురస్కరించుకొని వివిధ పార్టీలకు చెందిన నాయకులు చత్రపతి శివాజీ విగ్రహానికి పూలమాలలు సమర్పించి నివాళులు అర్పించారు

# హిందూ స్వరాజ్య స్థాపనకు ప్రాణాలను అర్పించిన యోధుడు ఛత్రపతి శివాజీ





**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** హిందూ హృదయ సామ్రాట్ ఛత్రపతి శివాజీ మహారాజ్ హిందూ ధర్మ రక్షణ కోసం మొఘలులను ఎదిరించి,హిందూ స్వరాజ్య స్థాపనకు తన ప్రాణాలను అర్పించిన యోధుడని అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ అన్నారు. నగరంలో బుధవారం ఘనంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ 395 వ జయంతి ఉత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా బోర్గం ప్రాంతంలో కొత్తగా ఏర్పాటు చేసిన శివాజీ మహారాజ్ విగ్రహాన్ని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ ఆవిష్కరించి,ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం గాజుల్ పేట్,నాందేవాడ శివాజీ చౌక్ వద్ద నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి,శివాజీ మహారాజ్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. శివాజీ మహారాజ్ వీరత్వానికి తల్లి జిజియా బాయ్ గొప్ప స్ఫూర్తి,చిన్నతనం నుంచే ఆయనను శత్రువులను ఎదిరించేలా తీర్చిదిద్దారని కొనియాడారు.మొఘలుల కాలంలో హిందువులను బానిసలుగా చేసి,మత మార్పిడులు బలవంతంగా జరిగించిన రోజుల్లో శివాజీ మహారాజ్ 17వ ఏటనే కత్తి చేతపట్టి జై భవాని అంటూ మొఘలులపై తిరుగుబాటు చేశారని తెలిపారు. నేటి యువత మొఘల్ చరిత్ర కంటే ఛత్రపతి శివాజీ, వీరసావర్కర్, భగత్ సింగ్,సుభాష్ చంద్రబోస్ లాంటి మహానుభావుల చరిత్ర తెలుసుకోవాలని సూచించారు. హిందూ యువత మేల్కొని హిందూ ధర్మాన్ని పరిరక్షించాల్సిన సమయం ఆసన్నమైందని పిలుపునిచ్చారు. 2048 నాటికీ హిందూ దేశంగా మార్చడానికి ప్రతి హిందూ యువకుడు ప్రతిజ్ఞ చేయాలని,ఛత్రపతి శివాజీ మహారాజ్ మార్గంలో నడవాలని కోరారు. లవ్ జిహాద్ హిందూ మతాన్ని టార్గెట్ చేసే కుట్రలను గుర్తించి,ప్రతి హిందువు తన ధర్మాన్ని పరిరక్షించాలన్నారు. స్వామి వివేకానంద చెప్పినట్టు "ఉక్కు నరాలు,ఇనుప ఖండరాలు,వజ్ర సంకల్పం" కలిగిన యువతనే భవిష్యత్తు భారతదేశాన్ని నిర్మించగలరని తెలిపారు. ఈ కార్యక్రమంలో శివాజీ ఉత్సవ సమితి సభ్యులు,బీజేపీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## నీలాలో ఘనంగా శివాజీ చత్రపతి జయంతి వేడుకలు

**రెంజల్, ఫిబ్రవరి 19(ప్రజాజ్యోతి ):** రెంజల్ మండల కేంద్రంలోని నీలా గ్రామంలో బుధవారం రోజున చత్రపతి శివాజీ కాలనీ యువకుల ఆధ్వర్యంలో శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ యోగేష్ మాట్లాడుతూ ఈ తరం యువకులు మరాట యోధులు చత్రపతి శివాజీ మహారాజ్ ని ఆదర్శంగా తీసుకుని వారి అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాలని అయన సూచించారు. ఈ కార్యక్రమం లో అనిల్, సందీప్, రాజు, అశోక్, తదితరులు పాల్గొన్నారు.




## అటవీశాఖ ఆధ్వర్యంలో శిక్షణ తరగతులు

### తాడ్వాయి మండలం గురుకుల పాఠశాల విద్యార్థులు

**తాడ్వాయి ఫిబ్రవరి 19 ప్రజా జ్యోతి** తాడ్వాయి మండలం గురుకుల పాఠశాల విద్యార్థులకు మాచారెడ్డి ఫారెస్ట్ అధికారుల మొక్కల సంరక్షణ సమక్షంలో ప్రాక్టికల్ శిక్షణ తరగతులు నిర్వహించిన ఫారెస్ట్ అధికారులు. తాడ్వాయి గురుకుల పాఠశాల విద్యార్థులకు అటవీ ప్రాంతంలో వన్యప్రాణుల గురించి ఎలా మేదిగాలో తెలియజేయడానికి శిక్షణ తరగతులు నిర్వహించారు. విద్యార్థులకు ప్రాక్టికల్ గా ఎలా నిర్వహించాలో తెలిసే విధంగా శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తాడ్వాయి గురుకుల కళాశాల బృందం విద్యార్థుల బృందం ఫారెస్ట్ అధికారుల బృందం పాల్గొన్నారు.

# గ్రాడ్యుయేట్ బోర్డ్ ఏర్పాటుకు కృషి

## స్వతంత్ర అభ్యర్థి పులగం దేవిదాస్

**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** గ్రాడ్యుయేట్ బోర్డ్ ఏర్పాటుతో ఉచిత విద్య ఉచిత వైద్యం అందించేందుకు కృషి చేస్తానని మెదక్,నిజామాబాద్,ఆదిలాబాద్ కరీంనగర్ జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి పులగం దేవిదాస్ అన్నారు. నిజామాబాద్ ప్రెస్ క్లబ్ లో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి పులగం దేవిదాస్ మాట్లాడారు. గ్రాడ్యుయేట్ బోర్డ్ స్వయం ప్రతిపత్తి సంస్థ ఏర్పాటుకు కృషి చేస్తానని తెలిపారు. బోర్డులో ఐఏఎస్,ఐపిఎస్ ఆఫీసర్ల పాలనలో ప్రత్యేక అధికారాలతో పర్యవేక్షణకు కృషి చేస్తుందని అన్నారు. రాష్ట్రంలోని గ్రాడ్యుయేట్ లకు బోర్డు పరిధిలోకి తీసుకువచ్చి వారి సంక్షేమానికి కృషి చేస్తానని చెప్పారు. గ్రాడ్యుయేషన్ తరువాత మూడేళ్ల పాటు రూ.10 వేల నిరుద్యోగ భృతి చెల్లించేందుకు కృషి చేస్తానని తెలిపారు. విదేశాల్లో ఉన్నత చదువులకు పేద విద్యార్థులకు ఫీజులు ప్రభుత్వం చెల్లించేలా కృషి చేస్తానని చెప్పారు. పోటీ పరీక్షలు ఉద్యోగ పరీక్షలకు వెళ్లే నిరుద్యోగ గ్రాడ్యుయేట్లకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించేందుకు కృషి చేస్తానని అన్నారు. కార్పోరేట్ విద్యా సంస్థల్లో బిపిఎల్ విద్యార్థులకు ఉచిత విద్య అమలుకు కృషి చేస్తానని తెలిపారు. గిరిజన ఏజెన్సీలో నిరుద్యోగ గ్రాడ్యుయేట్లకు ప్రత్యేక డి.ఎస్.సి. నిర్వహణకు కృషి చేస్తానని చెప్పారు. ఆదిలాబాద్ జిల్లాలోని ఉట్నూర్ ఏజెన్సీ పరిధిలిలో లిగ్విస్టిక్స్,లిటరేచర్,ఆర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటుకు కృషి చేస్తానని అన్నారు. నాలుగు జిల్లాల పరిధిలో ఉన్న ఐఐటి లోని విద్యార్థులకు కనీస సౌకర్యాలతో పాటు విద్యారంగ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.





## రైల్వే స్టేషన్ ఏర్పాటు చేయాలనీ ఎస్ సి రైల్వే జి ఏం అరుణ్ కుమార్ జైన్‌కి వినతి

**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి ఫిబ్రవరి 19.** రంగంపేట్ గ్రామం లో రైల్వే స్టేషన్ గురించి ఎస్ సి రైల్వే జి ఏం అరుణ్ కుమార్ జైన్ ని కలిసి స్టేషన్ ఏర్పాటు చేయాలనీ వినతి పత్రం అందజేశారు.. ఈ కార్యక్రమం లో రంగంపేట్, పోసానిపెట్, మోషంపూర్, ఇస్రోజీవాడి, గొల్లపల్లి, మార్కల్, వడ్లూర్ ఎల్లారెడ్డి ప్రజలు సుమారుగా 200మంది పాల్గొన్నారు. గతం లో కూడా 2019 సం. లో గజానాన్ మల్య కి కూడా వినతి పత్రం అందజేశారు.. ఈ కార్యక్రమం లో మాజీ జడ్పిటిసి మోహన్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు గీరెడ్డి మహేందర్ రెడ్డి గ్రామ ప్రజలు పాల్గొన్నారు..



## చాముండేశ్వరి అమ్మవారికి బంగారు లాకెట్ బహుకరణ

**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి (దోమకొండ) ఫిబ్రవరి 19.**

కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రం లోని చాముండేశ్వరి అమ్మవారికి బుధవారం ఓ భక్తుడు లక్ష 11 వేల విలువగల బంగారు డైమండ్ లాకెట్ ను బాహు కరించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం బొప్పాపూర్ గ్రామానికి చెందిన వంగాల లత రవీందర్ దంపతులు చాముండేశ్వరి అమ్మవారికి బంగారు డైమండ్ లాకెట్ ను ఆలయ పూజారి బావి శరచ్చంద్ర శర్మ, ఆలయ కమిటీ చైర్మన్ పెద్దిరెడ్డి సిద్ధారెడ్డి, డైరెక్టర్ పులబోయిన రమేష్ , నార్ల వెంకటేశం ఎల్లయ్య,పాలకవర్గ సభ్యుల సమక్షంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులను సన్మానించారు.



## బీబీపేట చెరువును పరిశీలించిన ఇరిగేషన్ డి ఈ

**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి ( బిబిపేట్ ) ఫిబ్రవరి 19.**

బిబిపేట పెద్ద చెరువు కాలువలను బుధవారం ఇరిగేషన్ డి ఈ అర్చన పరిశీలించారు. బీబీపేట్ మండలం తుజల్పూర్ ఇలై తుమ్ ద్వారా పొలాలకు నీరు లేక ఎండిపోతుంటే తుజాల్పూర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సయ్యద్ హుస్సేన్, రామ్ చందర్ రెడ్డి ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ దగ్గరికి వెళ్లి మా ఊరి వరకు కాలువ నీరు రావడంలేదని చుట్టుపక్కల రైతులు ఆందోళన చెందుతున్నారని తెలియజేయడం జరిగింది వేను వెంటనే ఇరిగేషన్ డి ఈ కి ఫోన్ ద్వారా తుజాల్పూర్ కాలువలను పరిశీలించమని చెప్పగా డి ఈ అర్చన బుధవారం తూజాల్పూర్ అలీ సప్ కోల్ కాల్వ, వాన కాలువలను పరిశీలించడం జరిగింది. వీరి వెంట మండల మాజీ కోఆప్షన్ నెంబర్ మహమ్మద్ ఆసిఫ్, సీనియర్ నాయకులు సయ్యద్ హుస్సేన్, కలకుంట్ల రాజు, తలారి కమలాకర్, దేవదాస్ తదితరులు ఉన్నారు.

# జల్సాలకు అలవాటుపడి స్నేహితుడిని కడతేర్చిన స్నేహితుడు

### ఇందల్వాయి అటవీ ప్రాంతంలో హత్య కేసును చేదించిన పోలీసులు

### వివరాలు వెల్లడించిన ఏసీపీ రాజా వెంకట్ రెడ్డి




**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** నిజామాబాద్ నగరంలో సంచలనం రేపిన మిస్సింగ్ మర్డర్ కేసును పోలీసులు 24 గంటల్లోనే చేదించారు. జల్సాలకు అలవాటుపడిన పాత నేరస్తుడు డబ్బులు లేకపోవడంతో స్నేహితుడు వద్ద ఉన్న ఆటోను దొంగిలించి అమ్ముకునేందుకు అతన్ని దారుణంగా హత్య చేసినట్లు పోలీసుల విచారణ వెల్లడయింది. నిజామాబాద్ ఎసిపి రాజా వెంకట్ రెడ్డి హత్య కేసు వివరాలను విలేఖరుల సమావేశంలో వెల్లడించారు. ఇందల్వాయి అటవి ప్రాంతంలో గుర్తు తెలియని యువకుడి హత్య చేసి దహనం చేసిన వివరాలను స్థానికుల ద్వారా తెలుసుకోని పోలీసులు అక్కడికి చెరుకుని దర్యాప్తు ప్రారంబించారు. అది వరకు 15న తన భర్త కండేలా సందిప్ (28) కనిపించడం లేదని నిజామాబాద్ నగరంలోని నాగారం బ్రహ్మణ కాలనీకి చెందిన కండేలా లత ఐదవ టౌన్ పోలిస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా మిస్సింగ్ కేసు నమోదైంది. మిస్సింగ్ కేసుకు అటవీ ప్రాంతంలో హతుని వివరాలను పోలికలు ఉండటంతో నిజామాబాద్ నార్త్ రూరల్ సిఐ శ్రీనివాస్, ఎస్ఐ గంగాధర్ లు ప్రతిష్టాత్మకంగా తీసుకుని దర్యాప్తు ప్రారంభించారు. ఈ కేసులో నాగారంకు 80 క్వార్టర్స్ కు చెందిన బైరగోని సతీష్ గౌడ్ ను బుదవారం మాదవనగర్ వద్ధ అదుపులోకి తీసుకోవడంతో సందిప్ హత్య కేసు కోలిక్కి వచ్చింది. బైరగోని సతీష్ గౌడ్ పాత నేరస్తుడు. అతనిపై 2020 నుంచి దొంగతనం కేసులు నాలుగు నమోదయ్యాయి. దానితో పాటు వనస్థలిపురంలో బంగారు నగల కోసం మహిళను హత్య చేసిన కేసు విచారణలో ఉంది. సతీష్ గౌడ్ కు ఇదివరకే వివాహం జరిగిన భార్య భర్తల మద్య విబేదాలతే అతని బార్య హైద్రాబాద్ లో పుట్టింటిలో ఉంటుంది. ఎ పని చేయని సతీష్ గౌడ్ జల్సాల కోసం దోంగతనలు చేయడం అప్పుడప్పుడు నాగారం కు వస్తుపోతుండేవారు. నాలుగు సంవత్సరాల క్రితం అటో డ్రైవర్ గా పనిచేసే సందిప్ తో సతీష్ గౌడ్ కు స్నేహం కుదిరింది. కాని ఇటివల కాలంలో సతీష్ గౌడ్ వద్ధ డబ్బులు లేకపోవడంతో ఇబ్బందులకు గురయ్యాడు. డబ్బులు సులువుగా సంపాదించాలని ప్రయత్నిస్తుండగా ఇటివల సందిప్ ఆటో కోనుక్కుని తింపుతున్నట్టు గుర్తించాడు. అతనివద్ధ ఉన్న ఆటోను దోంగలించి అమ్ముకోవాలని ప్లాన్ వేశాడు సతీష్ గౌడ్. ఈ నెల 15న ఉదయం వేళ సందిప్ ఆటోలో ఎక్కి నగరం తో పాటు చుట్టు ప్రక్కల ప్రాంతాలలో మద్యం , కల్లు సేవించారు. కామారెడ్డి వేలితే మంచి గిరాకి దోరుకుతుందని సందిప్ ను నమ్మించి ఆటోలో సతీష్ గౌడ్ కామారెడ్డికి పయనమయ్యారు. అప్పటికే మద్యం, కల్లు విపరీతంగా సేవించడంతో సందిప్ మత్తులో జోగుతున్నాడు. ఈదే అదనుగా ఇందల్వాయి మండలం చాంద్రయాన్ పల్లి ఆటవి ప్రాంతంలో ఉన్న కుంటవద్ధకు ఆటోను తీసుకువేళ్లారు. అక్కడ కాల్ల క్రుత్యాలు తీర్చుకునే నేపంతో కిందకు దిగిన సతీష్ అక్కడ అదను కోసం వేచి ఉన్నాడు. సందిప్ ఆటో దిగి కుంటవద్ధకు వెల్లగా అతడిని వెనుకనుండి తోసేసాడు. కిందపడిన సందిప్ పై బండరాయితో చాతీపై మోది హత్య చేశాడు. అక్కడే ఉన్న కట్టేలు, చేత్తతో సందిప్ డేడ్ బాడిని దహనం చేసి ఆటోను, సందిప్ మొబైల్ ను తీసుకుని హైద్రబాద్ కు పరారి అయ్యారు. బుదవారం మాదవనగర్ వద్ధ దోరికిన సతీష్ ను పోలీసులు తమదైన శైలీలో విచారించగా తానే సందిప్ ను హత్య చేసినట్లు ఓప్పుకోగా అతడివద్ధనుంచి సందిప్ కు చెందిన ఆటో, సెల్ పోన్ స్వాధినం చేసుకున్నారు. మిస్సింగ్, మర్డర్ కేసును 24 గంటల వ్యవధిలో చెందిన నార్త్ రూరల్ సిఐ, ఐదవ టౌన్ ఎస్ ఐలను సిబ్బందిని ఎసిపి రాజావేంకట్ రెడ్డి అభినంధించారు.

# కామారెడ్డి మున్సిపల్‌లో స్థానిక సమస్యలు వెంటనే పరిష్కరించవలసిందే



### సిఐటియు జిల్లా కన్వీనర్ కే చంద్రశేఖర్



**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి ఫిబ్రవరి 19.** కామారెడ్డి మున్సిపల్ కార్యాలయం ముందు బుధవారం మున్సిపల్ కార్మికులు తమ సమస్యలు పరిష్కరించాలని ధర్నా చేశారు. ఈ ధర్నాను ఉద్దేశించి కే చంద్రశేఖర్ జిల్లా కన్వీనర్ మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల పెండింగ్ జీతం రెండు నెలల ఏరియర్స్, ఐదు నెలల పిఎఫ్, ఈఎస్ఐ వెంటనే కట్టాలని మున్సిపల్ కార్మికుల హాజరు పాయింట్లు రెండు చోట్లనే పెట్టాలని, 60 సంవత్సరాలు నిండిన కార్మికుల ఇంటిలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, అనారోగ్య రీత్యా కార్మికులు బ దిలిపెట్టే అవకాశం కల్పించాలని, కార్మికులందరికీ గుర్తింపు కార్డులు ఇవ్వాలన్నారు. పోలీసుల ద్వారా అనేక వేధింపులు ఫైన్లు తగ్గుతున్నాయి. ఇతర గ్రామాల నుంచి వచ్చే కార్మికులకు చాలా ఇబ్బందికరంగా ఉన్నది వాటర్ వర్క్స్ సిబ్బందికి, స్ట్రీట్ లైట్ సిబ్బందికి కేటగిరి వారిగా జీతాలు పెంచి ఇవ్వాలని, ఫిల్టర్ బెడ్ ల వద్ద పనిచేస్తున్న కార్మికులకు ఎనిమిది గంటల పని దినాన్ని అమలు చేసి వారంకు ఒక సెలవు ఇవ్వాలని అసెంబ్లీలో మార్చి అసెంబ్లీలో పెట్ట బోయే బడ్జెట్లో మున్సిపల్ కార్మికులకు ప్రత్యేక బడ్జెట్ పెట్టాలని, అలాగే పర్మిట్ చేయాలని లేదాకనీస వేతనం 26,000 ఇవ్వాలని లేనిపక్షంలో మార్చ్ ఒకటో తేదీ నుండి 7వ తేదీ వరకు ఆందోళన కార్యక్రమం చేస్తామని, మార్చి 4న మున్సిపల్ ఆఫీస్ ముట్టడి చేస్తామని, అధికారులు వేధింపులు మానుకోవాలన్నారు. తీసివేసిన కార్మికులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని అసెంబ్లీ సమావేశాలు ప్రారంభ దశలో అసెంబ్లీ ముట్టడిస్తామని వారు తెలియజేశారు. మున్సిపల్ కమిషనర్ రాజేందర్ రెడ్డి ఈ ధర్నా వద్దకు వచ్చి వారు మాట్లాడుతూ రెండు మూడు రోజుల్లో నా పరిధిలో ఉన్న స్థానిక సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇవ్వడంతో కార్మిక నాయకులు ధర్నా విరమించరు. ఈ కార్యక్రమంలో సిఐటియూ జిల్లా నాయకులు వెంకట్ గౌడ్, ఎస్ ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ముధం అరుణ్, మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు కందారపు రాజనర్సు, జిల్లా కార్యదర్శి మహిబూబ్, జిల్లా ఉపాధ్యక్షులు కాట్రియాల ప్రభు, దీవెన, నాయకులు ఎల్ బుధవా భూలక్ష్మి, విజయ్, సంతోష్, ఎల్లవ్వ, నరసవ్వ సుమారు 300 మంది కార్మికులు పాల్గొన్నారు.

# ఘనంగా శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు





**నాగిరెడ్డిపేట్,ఫిబ్రవరి19(ప్రజాజ్యోతి):** నాగిరెడ్డిపేట్ మండలంలోని రాఘవపల్లి గ్రామంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు.ముందుగా శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా గ్రామంలోని ప్రధాన వీధుల గుండా శివాజీ మహారాజ్ చిత్రపటంతో శోభాయాత్ర,ర్యాలీ నిర్వహించారు. ధైర్యానికి, ధీరత్వానికి మరో పేరు శివాజీ అని వారు పేర్కొన్నారు. సమాజ హితం కోసం పని చేసిన శివాజీ మహారాజ్ ని ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు.యువకులు, పెద్దలు,మహిళలు జై భవాని,జై శివాజీ మహారాజ్ అంటూ నినాదాలతో హోరెత్తించారు.ఈ కార్యక్రమంలో గ్రామా యువకులు సత్యం,బలరాం రెడ్డి, బాబు, రవీందర్, రాజా గౌడ్ ,శ్రీ రామ్ గౌడ్, మల్లేష్,మోహన్,మరియు గ్రామ పెద్దలు గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శివాజీ జయంతి

**ప్రజా జ్యోతి జుక్కల్ ఆర్సీ ఫిబ్రవరి 19** పెద్ద కొడగగల్ మండల కేంద్రంతో పాటు అంజని, జగ్నాథ్ పల్లి,వడ్లం పలు గ్రామాలలో బుధవారం రోజున శివాజీ జయంతి వేడుకలు బజరంగ్దళ్ కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భగా మట్లాడుతూ.. ముస్లిం రాజ ఉన్పరిపాలనలో హిందువుల పట్ల నిరంకుశంగా మత మార్పిడి కొనసాగుతున్న సందర్భంగా హిందూ సామ్రాజ్య విస్తరణపై ఛత్రపతి శివాజీ చూపిన చోరువతో నేటి దేశం హిందూ దేశంగా కొనసాగుతుందన్నారు. తన తల్లి జీజీయ బాయి స్ఫూర్తితో హిందువుల ఐక్యత, విస్తరణ కోసం బీకర మైన యుద్ధాలు చేసి ముస్లింల రాజుల నుంచి హిందు వులను కాపాడిన ఘనత శివాజీదే అన్నారు. ప్రస్తుతం దేశంలో ఉగ్రవాదం పెరిగిపోవడానికి దేశంలోని రాజకీయ పార్టీలలో ఐక్యత లేకపోవడమేనన్నారు. హిందూవులు శాంతి కాముకులని, శాంతి, సహనంతో ఉండటంతోనే పరా యి దేశస్థులు పెట్రేగిపోతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు బజరంగ్దళ్ కార్యకర్తలు విశ్వహిందూ పరిషత్ కార్యకర్తలు గ్రామ ప్రజలు యువకులు హిందూ సంఘాల నాయకులు పాల్గొన్నారు.





### పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటర్ల

## ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు

**ప్రజా జ్యోతి జుక్కల్ ఆర్సీ ఫిబ్రవరి 19** కామారెడ్డి జిల్లా కేంద్రంలో గల సత్యా గార్డెన్స్ లో జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటర్ల ఆత్మీయ సమ్మేళనంలో జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు పాల్గొన్నారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు మాట్లాడుతూ... మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్-కరీంనగర్ జిల్లాల కాంగ్రెస్ పార్టీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి "అల్ఫోర్స్" డా. వూట్కూరి నరేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించమని కోరారు..నరేందర్ రెడ్డి విద్యావేత్తగా , సామాజిక వేత్తగా, పలు సేవా కార్యక్రమాలు చేస్తూ సమాజంలో మంచి గుర్తింపు తెచ్చుకున్నారన్నారు.. ఎంతో మంది పేద విద్యార్థులకు తన విద్యా సంస్థలలో ఉచిత విద్యను అందిస్తున్నారని తెలిపారు. శాసనమండలిలో పట్టభద్రుల తరపున గళం వినిపించడమే గాక, వారి సమస్యల పరిష్కారం కోసం నరేందర్ రెడ్డి గారు కృషి చేస్తారని అన్నారు.. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వివిధ నోటిఫికేషన్స్ ద్వారా ఉద్యోగాలు భర్తీ చేసిన విషయాన్ని గుర్తు చేశారు..రాబోయే రోజుల్లో మరిన్ని ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తామని భరోసా ఇచ్చారు. విద్యార్థులు, నిరుద్యోగుల పట్ల ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి అంకితభావంతో పని చేస్తున్నారని తెలిపారు.ఈ నెల 27 వ తేదీన జరగనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వూట్కూరి నరేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓట్లు వేసి, భారీ మెజారిటీతో గెలిపించి, ప్రజా ప్రభుత్వానికి అండగా నిలబడాలని పట్టభద్రులకు ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు విజ్ఞప్తి చేశారు.ఈ ఆత్మీయ సమ్మేళనంలో పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్,ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు,ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ, జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కార్, ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్, డీసీసీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్, కామారెడ్డి జిల్లాలోని నాలుగు నియోజకవర్గాలకు చెందిన ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# న్యాయం చేయమంటే పోలీస్ కేసు పెడతానని బెదిరిస్తున్న పంచాయితీ కార్యదర్శి

## పంచాయతీ కార్యదర్శి పై చర్యలు తీసుకోవాలి.. గాంధారి కి చెందిన బంజ నాగయ్య వారసులు

**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి ఫిబ్రవరి 19.** మా వంశపార్యం పరంగా వస్తున్న స్థలాన్ని అక్రమంగా వెంచర్ వేస్తుండగా బంజ నాగయ్య మనమలమైన బంజ శంకరప్ప, బంజా సంగప్ప, బంజ రాజప్పలం తమ స్థలం సర్వేనెంబర్ మూడులో ఇతరులు అక్రమంగా వెంచర్ చేస్తున్నానని అవి వెంచర్కు పర్మిషన్ ఉందా లేదా అని పర్మిషన్ లేకుంటే దాని నిలిపివేయాలని కార్యదర్శిని కోరగా మా పైనే పోలీస్ కేసు పెడతానని గాంధారి కార్యదర్శి నాగరాజు మమ్మల్ని బెదిరిస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మా స్థలాన్ని ఇతరులు మా స్థలం కాదని అంటుండగా అట్టి స్థలంలో మేము గతంలో భావితవ్వకొని పంటలు పండించుకున్నామని ఆ విషయం గ్రామస్తులకు తెలుసని ఇట్టి విషయాన్ని అధికారులను పలుకుబడి కలిగిన వ్యక్తులు తప్పుడుతో పట్టిస్తూ ఉండడంతో మాకు తెలిసిన వారితో ఆర్టిఐ ద్వారా సమాచారం కోరగా ఆ వెంచర్కు ఎలాంటి పర్మిషన్ ఇవ్వలేదని సదర్ కార్యదర్శి ఆర్టిఏ లెక్కలో పేర్కొన్నారు అన్నారు. పర్మిషన్ లేని స్థలంలోని ప్లాట్లను ఎవరు కొనవద్దు అమ్మ వద్దని బోర్డు పెట్టాలని, హద్దురాలను తొలగించాలని కార్యదర్శిని కోరగా మాపైన పోలీస్ కేసు పెడతానని బెదిరిస్తున్నాడు అన్నారు. మేము ప్రభుత్వ అధికారులను కోరేది ఒక్కటే మా స్థలంలో వీరు వెంచర్ వేసి ప్లాట్లు విక్రయిస్తే ఆ తర్వాత ఆ ఫ్లాట్లకోన్న పేద ప్రజలు ఇబ్బందుల గురి అవుతారని అలా జరగకుండా ఉండేందుకే ముందస్తుగా ప్రభుత్వ అధికారులు అక్కడ బోర్డు ఏర్పాటు చేయాలని కోరడం జరిగిందన్నారు. మాకు బుధవారం రోజున ఎంక్వైరీ కి వస్తున్నాము మీరు రండి అని డిఎల్పిఓ డిపిఓ కి చెప్పాడని మాకు శనివారం తప్ప మరో రోజు డిఎల్పిఓ ఫోన్ చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గాంధారి గ్రామపంచాయతీ కార్యదర్శి నాగరాజు మా ఒకరి స్థలం పైన ఇలా వ్యవహరించారా లేక ఇతర స్థలాలపై కూడా ఇలాగే వ్యవహరించారని అధికారులు సవివరంగా విచారణ చేయాలని ఈ సందర్భంగా కోరుతున్నామన్నారు. కార్యదర్శి నాగరాజ్ తప్పుడు




అసెస్మెంట్ నెంబర్ లిస్టు ఫ్లాట్లు రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి అవకాశం కల్పిస్తున్నాడని మాకు తెలిసిందని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. మాకు జరుగుతున్న అన్యాయంపై బుధవారం కామారెడ్డి జిల్లా కలెక్టర్కు, ఇలా పంచాయతీ అధికారికి వినతి పత్రం సమర్పించడం జరిగిందన్నారు. తప్పుడు అసెస్మెంట్ నెంబర్ ఇచ్చిన దానిపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి తమకు న్యాయం చేయాలన్నారు.

# ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు





**రామారెడ్డి ఫిబ్రవరి 19 (ప్రజాజ్యోతి)** రామారెడ్డి మండల కేంద్రంలో ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.

ఈ యొక్క కార్యక్రమంలో పలువురు మాట్లాడుతూ ఛత్రపతి శివాజీ యొక్క ఆశయాలను, వారి స్ఫూర్తిని, విజయాలను, పెత్తం తారిపై తిరుగుబాటు కు సంబంధించిన విషయాలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో శివాజీ యొక్క ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కట్టుబడి నేటి యువత శివాజీ మార్గాన్ని ఎంచుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించే విధంగా యువత స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో పార్టీలకతీతంగా కలిసిమెలిసి శివాజీ విగ్రహానికి పూలమాలవేసి జయంతిని నిర్వహించారు.





## రైల్వే స్టేషన్ ఏర్పాటుకు వినతి పత్రం అందజేత

**రామారెడ్డి ఫిబ్రవరి 19 (ప్రజా జ్యోతి)** రంగంపేట్ గ్రామం లో రైల్వే స్టేషన్ గురించి దక్షిణ మధ్య రైల్వే ఎస్సీ, జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ ని కలిసి స్టేషన్ ఏర్పాటు చేయాలనీ వినతి పత్రం అందించడం జరిగింది. ఈ కార్యక్రమం లో రంగంపేట్, పోసానిపెట్, మోషంపూర్, ఇస్రోజీవాడి, గొల్లపల్లి, మార్కల్, వడ్లూర్ ఎల్లారెడ్డి ప్రజలు సుమారుగా 200 మంది హాజరు అయ్యారు. గతం లో కూడా 2019 సం. లో గజానాన్ మల్య కి కూడా వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమం లో మాజీ జడ్పిటిసి మోహన్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు గీరెడ్డి మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బైక్ అదుపు తప్పి ఇద్దరికీ తీవ్ర గాయాలు



**నాగిరెడ్డిపేట్,ఫిబ్రవరి19(ప్రజాజ్యోతి):** ద్విచక్ర వాహనం అదుపు తప్పి పడటంతో ఇద్దరికీ తీవ్ర గాయాలైన ఘటన బుధవారం రాత్రి నాగిరెడ్డిపేట్ మండలంలోని మాల్తుమ్మెద గ్రామ శివారులో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం సంగారెడ్డి జిల్లా హత్నూర గ్రామానికి చెందిన అబ్రహం,వీరేశంగౌడ్ లు పెద్దగుట్టకు వెళ్లి తిరిగి తమ స్వగ్రామానికి వెళుతున్న క్రమంలో మాల్తుమ్మెద గ్రామా శివారులోని బైక్ అదుపుతప్పి పడిపోయింది. దింతో ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి .స్థానికులు 108కి సమాచారం ఇవ్వడంతో స్పందించిన స్థానిక పైలట్ మహేష్, ఈఎంటి అనిల్ వెంటనే వాహనంలో వచ్చి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకొచ్చారు. స్థానిక వైద్య సిబ్బంది ప్రథమ చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం మెదక్ జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు వారు తెలిపారు.





## విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకోవాలి

### ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ రాంప్రసాద్

**నాగిరెడ్డిపేట్ ఫిబ్రవరి 19(ప్రజాజ్యోతి):** విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకోని చదవాలని ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ రాంప్రసాద్ విద్యార్థులకు సూచించారు. బుధవారం నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల మరియు కళాశాలలో ఇంటర్ సెకండియర్ విద్యార్థులు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాలలోని విద్యార్థులు విద్యార్థినీలు ఆటలు పాటలు నృత్యాలతో అలరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకోని కష్టపడి ఇష్టంగా చదివితే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని సూచించారు. ఇటు కళాశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. తద్వారా మంచి భవిష్యత్తుకు పునాది లభిస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి భాస్కర్ రెడ్డి,ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.





# పుస్తె మట్టెలు అందజేత

**రామారెడ్డి ఫిబ్రవరి 19 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండలంలో మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో కాచిగూడ మహాసభ అధ్యక్షులు మణికొండ వెంకటేశ్వరరావు నుండి రామారెడ్డి గ్రామంలోని లక్కాకుల రాజు రాధా దంపతుల కుమార్తె సంగీత వివాహం సందర్భంగా, పుస్తె మట్టెలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రామారెడ్డి మండల అధ్యక్షులు కడెం శ్రీకాంత్ , ల్యాగల మహిపాల్, కడెం రమేష్,ఎంబరి లింబయ్య,మండల యూత్ అధ్యక్షులు నేరెళ్ల నాగరాజు,పోగుల చిన్న రాజయ్య, లక్కాకుల రాజశేఖర్, కడెం ప్రశాంత్, కడెం బైరయ్య,తోట రాములు, చంద్రమౌళి, రాజయ్య, గంగరాజు, శేఖర్, నరేష్, హరీష్,తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగినది.



### పట్టభద్రుల పూర్తి

# మద్దతు ఇవ్వండి

## యాదగిరి శేఖర్ రావు

**రామారెడ్డి ఫిబ్రవరి 19 (ప్రజా జ్యోతి)** కరీంనగర్ నిజామాబాద్ మెదక్ అదిలాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఇండిపెండెంట్ అభ్యర్థి కామారెడ్డి జిల్లాలో పర్యటించి గెలుపు దిశగా ప్రచారాన్ని నిర్వహించారు. అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు మాట్లాడుతూ నిరుద్యోగ యువత ఎదుర్కొంటున్న సమస్యల పట్ల నిరంతరం పోరాడుతానని పరిష్కారానికి కృషి అన్నారు గత 20 సంవత్సరాల నుండి ప్రవేట్ పాఠశాలలో నెలకొన్న సమస్యలపై పోరాటం చేస్తూ వాటిని సాధించినటువంటి ఘనత యాదగిరి శేఖర్ రావు ది అని అన్నారు. కామారెడ్డి జిల్లాలో ప్రచారంలో భాగంగా పలు ప్రైవేట్ పాఠశాలలో ప్రచారాన్ని నిర్వహించారు. ఇప్పటికే నిర్వహించిన పలు సంస్థల సర్వేల్లో యాదగిరి శేఖర్ రావు కి అనుకూలంగా ఉన్నాయని అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా రాష్ట్ర నాయకులు,కామారెడ్డి జిల్లా నాయకులు పాల్గొన్నారు.



# బీజేపీకి చెక్ పెడుతున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డి

**మొదటి పేజీ తరువాయి...**

నిజామాబాద్ ఉమ్మడి జిల్లా చెందినవారు కావడం, కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో మంత్రులు శ్రీధర్ బాబు, తమ పొన్నం ప్రభాకర్, మాజీ ఎమ్మె ల్సీ జీవన్ రెడ్డి కీలక పాత్ర పో షిస్తున్నారు. అలాగే ఉమ్మడి మెదక్ జిల్లాలో మంత్రి దామో దర్ రాజనర్సింహ మెదక్ నా యకులు మైనంపల్లి హను మంతరావు ఉమ్మడి ఆదిలా బాద్ జిల్లా ఇంచార్జి మంత్రి సీ తక్క పని చేస్తున్నారు. ఇలా కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు రంగంలోకి దిగడంతో ఆ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డి గెలుపు ఖాయం అనే ప్రచారం జరుగు తుంది. మరోవైపు నరేందర్ రె డ్డి ఆల్ఫోర్స్ విద్య సంస్థల అధి నేత గా రంగంలోకి దిగడమే కా కుండా ఓటర్ల జాబితాలో ఓట ర్లను నమోదు చేయించడంలో ముందు వరుసలో ఉన్నారు. ఓటర్ల నమోదు ప్రక్రియ మొద లు కాగానే నాలుగు ఉమ్మడి జి ల్లాలో తమ బృందంతో నమో దు కార్యక్రమం ప్రత్యేకంగా చేప ట్టారు. ఇలా మెజారిటీ ఓటర్ల సంఖ్యను నమోదు చేయడం లో ముందు ఉన్నారు. దీనికి తోడు కరీంనగర్, నిజా మాబా ద్, మెదక్ జిల్లాలో తన సంస్థ ల ద్వారా ఈ కార్యక్రమం కొన సాగించడం కలిసి వచ్చింది. ఇలా పట్టభద్రుల ఓటర్ల నమో దులో అత్యధికులు నమోదు చేయడం విశేషం. కాంగ్రెస్ తో పాటు సీపీఎం పార్టీ మద్దతు ఇవ్వడం, ముఖ్యంగా పట్టభ ద్రుల లో కీలకంగా పని చేసే విద్యార్థి సంఘాలు సైతం నరేం దర్ రెడ్డి కి మద్దతు పలుకుతు న్నాయి. అన్నిటికీ మించి పోటీ లో ముందు వరసలో ఉన్న అ భ్యర్థులు అందరూ ఉమ్మడి కరీంనగర్ జిల్లా వాసులు కావ డంతో అందరి దృష్టి అత్యధి కంగా ఓటర్లు కరీంనగర్ లో ఓ టర్ల చీలిక ఎక్కువగా ఉంది. దీంతో ఆ తరువాత స్థానంలో ఉన్న నిజామాబాద్, మెదక్ జిల్లాలో ప్రచారంపై దృష్టి పెట్టా రు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా పై అధిక నమ్మకం తో ఉన్నా రు. జిల్లాలో ని మాజీ మంత్రు లు, మాజీ ఎమ్మెల్యే లు బిఆర్ ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీ లో చేరారు. వారంతా ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి గెలుపు కు ఒక పట్టుదలతో ఉన్నారు. ఇవన్నీ కాంగ్రెస్ అభ్యర్థి నరేంద ర్ రెడ్డి కి లక్కీ ఛాన్స్ గా కలిసి వస్తున్నాయి.ఇదిలా ఉంటే బి జెపి అభ్యర్థి అంజిరెడ్డి బిజెపి నేతలపై, ఎంపీ, ఎమ్మెల్యేలు పై ఆధార పడడం సమస్యగా మా రింది. నిజామాబాద్ ఎంపీ, క రీంనగర్, ఆదిలాబాద్ , నిజా మాబాద్, మెదక్ ఎంపి లతో పాటు ఎమ్మెల్యే లపై ఎక్కువ ఆధారపడి పని చేస్తున్నారు. దీంతో ఓటర్లకు దగ్గర కావడం సమస్యగా మారింది. మరోవై పు విద్యార్థి సంఘాలు దూరం గా ఉన్నాయి. బిజెపి పార్టీ నేత లే చేసిన ఓటర్ నమోదు ప్రక్రి య తప్ప కొత్తగా చేర్చింది ఏ మి లేదు. మరోవైపు పట్టభద్రు లు చేర్చుకోవడ కంటే పార్టీ నేతలు, కార్యకర్తలు ప్రధానం గా నమ్మి పని చేస్తున్నారు. దీం తో గ్రామ స్థాయి ఓటర్లను చేరు కోవడంలో విఫలం అవుతు న్నారు. మరోవైపు బిజెపి అధి నేత పిఎం నరేంద్ర మోడీ చరి ష్మా తో యువత ఓట్లతో బయ ట పడతమనే నమ్మకంతో ఉ న్నారు. కానీ చదువుకున్న పట్ట భద్రుల లైన యువత ఎటువై పు మొగ్గు చూపుతున్నారనే అనుమానాలు వ్యక్తం అవు తున్నాయి. దీనికి తోడు క మ్యూనిస్టు పార్టీలు బిజెపికి వ్యతిరేకంగా పని చేయడం కూడా సమస్యగా మారింది. అయితే ఇప్పటి వరకు ఓటర్ల ను చేరుకోవడంలో అభ్యర్థిగా దూరం ఉండటం, బిజెపి నేత లే అన్ని తామై చూడటంతో ఇతర పార్టీలకు చెందిన పట్టభ ద్రులు ఓటర్లు దూరం అవుతు న్నారని ప్రచారం కూడా ఉంది. మరోపక్క మైనారిటీ పట్టభద్ర ఓటర్లు బిజెపి కి దూరంగా ఉ న్నారు. నిజామాబాద్, మెదక్, అదిలాబాద్ లోని క్రిష్టియన్, ముస్లిం మైనారిటీ ఓటర్లు బిజె పి కి దూరంగా ఉన్నారు. బి ఆర్ ఎస్ పార్టీ పోటీలో లేకపో వడంతో బిజెపి కి ఒక సవాల్ గా మారింది. వీరిని చేరుకోవ డంలో బిజెపి అభ్యర్థి అయిన అంజిరెడ్డి విఫలం అవుతున్నా రు. ఇలా ఎక్కడిక్కడే అంజిరె డ్డి కి వ్యతిరేక గాలులు వీస్తు న్నాయి.బీఎస్పీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ సైతం ఆ పార్టీ మద్దతుతో దూసుకు పోతు న్నారు. నాలుగు ఉమ్మడి జిల్లా లో ఉన్న బీఎస్పీ పార్టీ నేతలు, కార్యకర్తలతో పాటు ప్రసన్న హ రికృష్ణ చేసిన విద్య శిక్షణలో మార్పులు యువతను ఆకర్షి స్తున్నాయి. కొమురం భీం ఆసీ ఫాబాద్ జిల్లాలో– 6137,మంది పట్టభద్రులు, మంచిర్యాల్ జి ల్లాలో– 30921పట్టబద్రుల ఓ టర్లు ఉన్నారు. ఆద లాబాద్ జిల్లా లో– 14,935. నిర్మల్ %–% 17141, నిజామాబాద్ %–% 31, 574, కామారెడ్డి %–% 16410, జగి త్యాల్ %–% 35,281, పెద్దపల్లి %–% 31037, కరీంనగర్ %–% 71,545, రాజన్న సిరిసిల్లా %–% 22397, సం గారెడ్డి %–% 25,652, మెదక్ %–% 12 472, సిద్ది పేట్ %–% 32,589, హ న్మకొండ %–% 4585, జయశంకర్ భూపాలపల్లి %–% 2483 జిల్లాలో పట్టభ ద్రుల ఓటర్లు ఉన్నారు. పట్టభ ద్రుల ఎమ్మెల్సీ కి 3,82, 247 మంది చొప్పున ఓటు వేయనున్నారు.

# అరుణ వర్ణపు వెలుగు 'మోదుగు'

**ఎల్లారెడ్డి ఫిబ్రవరి -19(ప్రజా జ్యోతి):** దారి వెంట వెళ్తుంటే అరుణవర్ణంలో ఉండే మోదుగుపూలు ఇట్టే ఆకర్షిస్తాయి. ఎర్ర రేకులు కలిగి, చంద్రవంకలు తిరిగి ఎర్రని జ్వాల మాదిరిగా కనిపించే ఈ మోదుగుపూలు ఫిబ్రవరి, మార్చి మాసాల్లో విరబూస్తాయి. దీనికి ఉన్న రంగు కారణంగా ఈ చెట్టును 'ఫ్లేమ్ ఆఫ్ ఫారెస్ట్' అని పిలుస్తారు. హెూలీ పండుగ రోజున మోదుగు రంగు నీటితో పిల్లలు సందడి చేస్తారు. చెలుకలు, రోడ్లకు ఇరువైపులా ఉన్న మోదుగు చెట్లకు పూసిన గోగు పూలు చూపరులను ఆకట్టుకుంటున్నాయి. చెలకల్లో విరబూసిన పూలు అగ్ని శిఖల ఉషస్సులను సంతరించుకున్నది. మోదుగు చెట్టుతో మనకు విడదీయరాని బంధం ఉంది. దీని ఆకులు విస్తర్ల తయారీకి, మోదుగు కాడలు, కొమ్మలను పూజా కార్యక్రమాల్లో ఉపయోగిస్తారు. యజ్ఞయాగాదులు, హెూమాల్లో ఎండిపోయిన మోదుగు కొమ్మలను కాలుస్తారు. దీని ద్వారా వచ్చే పొగ చెడును పారద్రోలుతుందని నమ్మకం. అడవులు, మైదాన ప్రాంతాల్లో పూసే ఈ పువ్వులు ఒక రకమైన సువాసనను వెదజల్లుతాయి. మోదుగు పూలంటే పరమశివుడికి అత్యంత ఇష్టం. ఇదే కాదు గోగు పూలలో వచ్చే కొద్ది పాటి మకరందం శివుడికి ప్రీతిపాత్రంగా భావిస్తారు. అందుకే మహాశివరాత్రికి శివాలయాలు, మోదుగు వర్ణాన్ని సంతరించుకుంటాయి.



**హెూలీ రంగు నీళ్ల తయారీ...**

హెూలీ పండుగకు గోగుపూలకు విడదీయరాని బంధం ఉంది. గతంలో హెూలీ వస్తుందంటే చాలు వారం రోజుల ముందుగానే పిల్లలు, యువకులు గోగుపూవులు తీసుకువచ్చి నీటిలో నానబెట్టేవారు. తర్వాత ఉడకబెట్టగా వచ్చే రంగు నీళ్లను సీసాలు, డబ్బాల్లో నింపుకుని హెూలీ ఆడుతుండేవారు. సహజసిద్ధమైన ఈ రంగు నీళ్లతో ఎలాంటి రోగాలు వచ్చేవి కావు. అయితే ఆనాటి జ్ఞాపకాలు రోజు రోజుకు అంతరించిపోతున్నాయి. అప్పటి కాలంలో వాడే రంగులను, సంప్రదాయాలను ఈ నాటి ప్రజలు పట్టించుకోవడం లేదు. రసాయన రంగులను వాడడం, వివిధ కెమికల్స్ కలిపిన రంగులను హెూలీకి వాడడం రొటీన్ అయిపోయింది. హెూలీ వేడుకల్లో సహజసిద్ధమైన ఈ రంగు నీళ్లతో ఎలాంటి రోగాలు వచ్చేవి కావు. అయితే ఆనాటి జ్ఞాపకాలు రోజు రోజుకు అంతరించిపోతున్నాయి. అప్పటి కాలంలో వాడే రంగులను, సంప్రదాయాలను ఈ నాటి ప్రజలు పట్టించుకోవడం లేదు. రసాయన రంగులను వాడడం, వివిధ కెమికల్స్ కలిపిన రంగులను హెూలీకి వాడడం రొటీన్ అయి-ుపోయింది. హెూలీ వేడుకల్లో సహజసిద్ధమైన రంగులనే వాడాలని వైద్యులు సూచిస్తున్నారు.